మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలు

సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల (ఎ) ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2ల ఆధ్వర్యంలో మార్చి 31వ తారీఖు నుంచి కలబ్‌గూర్, అంగడిపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శాతాకాల ప్రత్యేక శిబిరాలు గురువారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్న ప్రసాద్ పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. నిరుద్యోగ గుర్తింపు సర్వేను వాలంటీరుల నిర్వహించినటుల తెలిపారు. గ్రామాల్లో ఉదయం, సాయంత్రం నిత్యం ర్యాలీల ద్వార మధ్యపానం, దు మాపానం, అంటువ్యాధులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మూడనమ్మకాలు లాంటి సాంఘీక, ఆర్థిక, పర్యావరణ సమస్యలపై ప్రజలకు వలంటీర్లు అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ ఉప సర్పంచ్ అజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ వారం రోజుల పాటు విద్యార్థుల తమ గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని విద్యార్థులను కొనియాడారు. దేవాలయ అర్చకులు పరమేశ్వర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, సిద్దులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా హోమం, పూర్ణాహుతి

కొమురవెల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం అనుబంధ దేవాలయమైన శ్రీ అంజ నేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో అలయ పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి, ఎఈవో కత్తి శ్రీని వాస్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌శర్మ, నీల శేఖర్, విశ్వనాథ్ శర్మ, సిబ్బంది అంజయ్య, నర్సింలు, శ్రీనివాస్, మాధవి, పురోహితులు మధుసూదన్‌శర్మ, వేద పండితులు, గ్రామస్తులు, అలయ అర్చకులు, ప్రజలు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

జ్యోతిబాపూలే జయంతోత్సవాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

ఈనెల 11న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబాపూ లే జయంతోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతిని పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల అభి వృద్ధిశాఖ ఆధ్వర్యంలో జయంతోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈనెల 11న ఆర్‌అండ్‌బి ఆఫీస్ వద్ద గల మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి ఉదయం 9 గంటలకు పుష్పమాలంక రణగావిం చి, అనంతరం నటరాజ్ థియేటర్ పక్కన కల్వకుంట రోడ్డులో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, వివిధ సంఘాల నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు.

శివసేనారెడ్డిని వెంటనే విడుదల చేయాలి

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్6 ప్రభాతవార్త:

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డిని వెంటనే విడు దల చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేం దర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎస్ఎస్సీ పేపర్ లీకేజీపై యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఎస్ఎస్సీ బోర్డు ముందు నిరసన తెలుపుతున్న సందర్భంలో పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. దీనికి నిరసనగా గురువారం మెదక్ పట్టణంలో యువ జన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ముఖ్యమం త్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహేం దర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థత వల్లే పేపర్ లేకేజీ జరిగిందని, విద్యార్థుల పక్షనా పోరాటం చేస్తున్న మా నాయకుడిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఈ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ ప్రశ్నా పత్రాలు, పదవ తరగతి ప్రశ్నా పత్రాలను లీకేజీ చేస్తూ యావత్ తెలంగాణ యువత జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. వెంటనే యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలోనే ప్రగతి భవన్ ముట్టడి చేపడతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు రమేష్‌గౌడ్, ప్రేమ్‌కు మార్, మహేష్ యాదవ్, మన్సూర్, ఆదిల్, ఉదయ్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, అజయ్‌గౌడ్, రాజు, ఖలీం, శ్రీమాన్, దుర్గేష్, శాంతికుమార్, ఫస్సీ, జగదీష్, అహ్మద్, శ్రీను, పురుషోత్తవం, భాను, నవీన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన బిజెపి

- పల్లె పల్లెకు ఓబిసి, ఇంటింటికి బిజెపి కార్యక్రమం విజయవంతం చేయాలి

ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్

సమావేశంలో మాట్లాడుతున్న ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్

గుమ్మడిదల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: పల్లె పల్లెకు ఓబిసి ఇంటిం టికి బిజెపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం గుమ్మడిదల మం డల కేంద్రంలోని కానుకుంట అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రారం భోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ ఓబిసి మో ర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్, జిల్లా అధ్యక్షులు ఆలే నరేం దర్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, పటాన్‌చెరువు మాజీ జడ్పీటిసి గడీల శ్రీకాంత్‌గౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం ఈనెల 6 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పల్లె పల్లెకు ప్రతి నియోజకవర్గ గ్రామాలలో పేదల పక్షాన బిజెపి ఉంటూ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేందర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, గుమ్మడిదల మండల అధ్యక్షులు చింతల యా దగిరి, మండల ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు అంజిరెడ్డి, ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రా జిరెడ్డి, రాంరెడ్డి, ఉదయ్‌కుమార్, మురళిచారి, శ్రీనివాస్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన కార్యకర్తలు, మహిళలు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి

రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ అనిల్ కుమార్

మెదక్ అర్బన్, ఏప్రిల్6 ప్రభాతవార్త: యాసంగి పంట కొనుగోళ్లకు సంబంధించి ఈ నెల 3వ వారంలో ఏర్పాటు చేయబోయే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల కమి షనర్ అనిల్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్‌లతో కలిసి సంబంధిత శాఖలు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన కాంటాలు, తేమను కొలిచే యంత్రాలు, ప్యాడీ కాలీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉం చాలని, అవసరం మేరకు కొత్త, పాత గన్నీ సంచులను నిష్పత్తి ప్రకారం అందించాలని సూచించారు. వేసవి తాపం దృష్ట్యా ప్రతి కేంద్రంలో షామియానా, మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో తూకంలో తేడా రాకుండా చూడాలని, గ్రామాల వారీగా రైస్‌మిల్లులకు టాగ్ చేసిన ప్రకారం రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చేలా టోకెన్ల క్రమపద్ధతిలో జారీ చేయాలని సూచించారు. ఏదేని సమస్యల పరిష్కారానికి కం ట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఇతర ప్రాంతాల నుండి ధా న్యం రాకుండా నిఘా పెట్టాలని పోలీసులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద 24 గంటల్లో ధాన్యం దించుకునేలా చూడాలని, టాబ్ ఎంట్రీ చకచకా చేస్తూ రైతులకు సకాలంలో డబ్బు లు చెల్లించేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో ఇటీవల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి మార్గనిర్దేశం చేశామన్నారు. ఈ యాసంగిలో 4 లక్షల 42 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా 402 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో కేంద్రాల నార్వహకులకు తగు శిక్షణ ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. అకాల వర్సాలను దృష్టిలో ఉంచుకొని నూతనంగా 3 వేల టార్పాలిన్లు కొనుగోలు చేస్తా మని, రవాణాకు వేయి లారీలు సమకూరుస్తూ బాయిల్డ్ రైస్ మిల్లులకు జియో ట్యాగింగ్ చేస్తున్నామని, రైస్ మిల్లుల్లో హమాలీలను ఎక్కువగా పెట్టుకొని లారీ వచ్చిన 24 గంటల్లో ధాన్యం దించుకునేలా మిల్లర్లకు తగు ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియ దర్శిని మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి ధాన్యం రాకుండా, రైస్ మిల్లుల వద్ద లారీల నిలుపుదల వల్ల ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా అవసరమైన పోలీస్ సహకారం అందిస్తా మన్నారు. ఆగా కొందరు రైస్ మిల్లర్లు మాట్లాడుతూ ఎదో ఒక చిన్న కారణంతో ఎఫ్‌సీఐ వారు ధాన్యం రిజెక్ట్ చేస్తున్నారని, గోనె సంచులు కొత్తవి సరఫరా చేయాలని కోరారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల జనరల్ మేనేజర్ రాజిరెడ్డి, డీఎస్‌వో శ్రీనివాస్, డీఆర్డీవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి ఆశాకుమారి, జిల్లా సహకార అధికారి కరుణ, తూ నికలు, కొలతల అధికారి సుధాకర్, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రిచర్డ్, రైస్‌మిల్లుల యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు

గజ్వేల్‌లో శోభాయాత్రలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

శోభాయాత్రలో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి

గజ్వేల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలో హైందవ సోదరులు పెద్దఎ త్తున ర్యాలీ నిర్వహించారు. శ్రీ సీతారామ ఉమామహేశ్వరాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ ఇందిరాపార్కు, అంబేద్కర్ చౌరస్తా, ఎన్‌టిఆర్ చౌక్ మీదుగా సంతోషిమాత దేవాల యం వరకు కొనసాగింది. ఇదిలా ఉండగా మహారాష్ట్ర నాసిక్ నుండి వచ్చిన బ్యాండ్ బృం దం నృత్యాలు ఆకర్షణీయంగా నిలిచింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్ పట్టణం లో హనుమాన్ జయంతిని హైందవ సోదరులు పెద్దఎత్తున నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు యాసుఫొద్దీన్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్, మజ్జిగ ప్యాకెట్లను ర్యాలీలో పాల్గొన్న హైందవ సోదరులకు అందించారు. అడుగడుగునా ర్యాలీలో పాల్గొన్న హనుమాన్ భక్తులకు, హైందవ సోదరు లకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా వాటర్, మజ్జిగ ప్యా కెట్లతో పాటు పులిహోర ప్రసాదం ఏర్పాటు చేశారు. గజ్వేల్ పట్టణం కాషాయపు జెం డాలతో రెపరెపలాడింది. సుమారు 500 మంది హైందవ సోదరులు ర్యాలీలో పాల్గొన్నా రు. గజ్వేల్‌లో హనుమాన్ శోభయాత్రలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్య లక్ష్మిదు ర్గాప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, హైందవ సోదరులు తూం శ్రీధర్, సుంకరి బాలకుమార్, మొనగారి రాజు, నక్క రాములుగౌడ్, సాయి, ప్రేమ్‌కు మార్, కాశం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో..

సంగారెడ్డి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: హనుమాన్ జయంతి విజయయాత్ర సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్, బిజెపి, ఏబీవీపీ, హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక భవాని మాత ఆలయం నుండి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాషాయ జెండాలు పట్టుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వైకుంఠపురం వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు నిర్వహించి అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ హిందూ సంఘాల ప్రతిని ధులు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-వడ్డీలేని రుణాలు, షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

-రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

జహీరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: మహిళల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందనిరాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని పివిఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, వడ్డీలేని రుణాల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లా డుతూ పేదల ఇండ్లలో ఆడపిల్లల పెళ్లిలకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడకుండా ప్రభు త్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో పథకాలను అమలు చేస్తూ ఆ కుటుంబాలను ఆదుకుంటోందన్నారు. స్త్రీలు మాతృమూర్తులయితే ఆరోగ్య సంక్షరణ కొరకు 13వేల రూపాయలను అందచేస్తూ తల్లీ బిడ్డలను ప్రభుత్వ వాహనంలో వారి వారి ఇండ్లకు చేరుస్తున్న ఘనత ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతోందన్నారు. ఇంటింటికి మిషన్ భగీరథ పథకంతో తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. 8 కోట్ల రూపాయలను కళ్యాణ లక్ష్మి చెక్కులను, 2 కోట్ల 65లక్షల రూపాయల వడ్డీలేని రుణాల చెక్కులను లబ్దిదారులకు అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, కలెక్టర్ డాక్టర్ శరత్, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆర్డీఓ రమేష్‌బాబు, తహసీల్దారన జయస్వామి, న్యాల్‌కల్ జడ్పీ టిసి సభ్యులు బోడ స్వప్నభాస్కర్, ఎంపిపి అధవ్యక్షులు అంజమ్మ, బిఆర్ఎస్ నాయ కులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని బాగారెడ్డి స్టేడి యంలో మాజీ మంత్రి స్వర్గీయ ఎండి ఫరీదుద్దీన్ తనయులు, మైనార్టీ కోర్పొరేషన్ సభ్యులు మహ్మద్ తన్వీర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి హరీష్‌రావు పాల్గొని మైనార్టీ ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడు తూ 2004లో మైనార్టీల సంక్షేమం కొరకు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. షాదీ ముబారక్ పథకంలో పేదల ఇండ్లలో ఆడపిల్లల నిఖా లకు కుటుంబ పెద్ద ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. జహీరాబాద్‌లో మినీ అబ్జర్వ్ నిర్మిస్తున్నామన్నారు. ముస్లిం మైనార్టీల కొరకు 2 కోట్లతో పట్టణంలో షాదీఖా నాను నిర్మిస్తున్నట్లు గుర్తు చేశారు. స్మశాన వాటిక కొరకు స్థలాన్ని ఎంపిక చేయాలని మ హ్మద్ తన్వీర్ కొరిక మేరకు జిల్లా కలెక్టర్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, చంటి క్రాంతికిరణ్, బీదర్ ఎమ్మెల్యే బండెప్ప, కలెక్టర్ శరత్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతిహాబ్, డిసిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, టిఎస్ ఎంఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా ఎస్పీ యం రమణకుమార్, సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్, నాయకులు నామ రవికిరణ్, ముస్లిం మత పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వడ్డీలేని రుణాలను అందజేస్తున్న మంత్రి హరీష్‌రావు

హాజరైన ప్రజల దృశ్యం

వరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్

పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేదు

అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : పదో తరగతి పరీక్ష కేంద్రాల లోకి మొబైల్ ఫోన్లు ఎవరికీ అనుమతి లేదని అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపోగు మహేందర్ అన్నారు. గురువారం గవర్న మెంట్ న్యూ హై స్కూల్, రావుస్‌మై టెక్నో స్కూల్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లను పదో తరగతి పరీక్షా కేంద్రాలను అయన పర్యవేక్షించారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధకారుల కు, సిబ్బందికి తగు సూచనలు చేసి ఈ సందర్భంగా అయన మాట్లాడారు. పదో తరగతి పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటననలు జగరకుండా కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరా ప్రాం తాల్లో 144 సెక్షన్ విధించనినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి ఇన్విజిలేటర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిం చే ఇతర అధికారులు ఎవ్వరూ సెల్ ఫోన్ తీసుకొని వెళ్లొద్దని సూచించారు. ప్రతి పోలీసు స్టేషన్ నుంచి ఎస్కార్ట్ ద్వారా పరీక్షా కేంద్రాలకు పేపర్ తీసుకొని వెళ్లాలన్నారు. పరీక్ష పూర్తి యిన తర్వాత పోస్టాఫీస్ వరకు ఎస్కార్ట్‌గా వెళ్లాలని సూచి చారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లే సమయంలో గేట్ వద్ద తనిఖీలు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించొద్దన్నారు. జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష లు జరగడానికి జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

ఎల్గోయిలో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

ఎల్గోయిలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

ఝరాసంగం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: మండలంలోని ఎల్గోయి గ్రామంలో నిర్వహించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను గురువారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. గ్రామంలో 33/11 సబ్ స్టేషన్ నిర్మాణం పనులు పూర్తవడంతో మంత్రి హరీష్‌రావు గ్రామ సర్పంచ్ ఓంకార్ పాటిల్ సమక్షంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపు రం శివకుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, సిసిడి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్‌లతో కలిసి సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. బిఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న బిజెపి

బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

జహీరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేంద్రంలోని భారతీ జనతా పార్టీ ప్రభుత్వం అడ్డుకుంటోందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియో జకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ధనసిరి గ్రామంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.భారత దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారధ్యంలో అమలు అవుతున్నాయని, తెలం గాణకు పక్కనే గల కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ లోఅమలవుతున్న ఏ ఒక్క పథకం అమలుకావడం లేదని గుర్తు చేశారు. బిజెపి తరుచూ సమాదులు కూలుస్తామని అంటున్నా రని, వాటిని కూల్చాదంతో ఏం ప్రయోజనం లేదని, సెక్రటేరి యట్ నిర్మాణాలు, కలెక్టరేట్ భవనాలను తదితర ప్రభుత్వ నిర్మాణాలను నిర్మించడం వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి వివరించారు. పేపర్ లీకులతో బిజెపి బండారం బయ టపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి నిరోదకులుగా మారిన బిజెపికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో గుణ పాటం చెప్పడం తథ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపి, ఎమ్మె ల్యేలు, జడ్పీచైర్మన్, డిసిఎంఎస్ చైర్మన్ బిబి పాటిల్, మాణిక్‌రా వు, మంజుశ్రీజైపాల్‌రెడ్డి, శివకుమార్, మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రాజు, నాయకులు ప్రతాప్ కుల్కర్ణి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా వీర హనుమాన్ జయంతి వేడుకలు

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: పెద్దశంకరంపేటలోని రామాలయం, విరలేశ్వర, మాణిక్ ప్రభు, తిరుమలపురం హనుమాన్ మందిరంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం భక్తులు హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. భజరంగ్ దళ్, హిందూసేన ఆధ్వర్యంలో రామాలయం నుండి బైక్ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయాల్లో వేకువజామే నుంచే భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి చందనం, అభిషేకాలు, అర్చనలు, హనుమాన్ చాలీసా పఠనం నిర్వహించారు. తిరుమలాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీ పంతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, ఆర్ఎన్.సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, రాగం శ్రీనివాస్, చంద్రబాబు, ప్రభాకర్, సుధాకర్ ఉన్నారు.

అల్లాదుర్గం మండలంలో...

అల్లాదుర్గం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గడి పెద్దాపూర్, ముస్లాపూర్ తదితర గ్రామాల్లో వీర హనుమాన్ జయంతిని వైభవంగా జరుపుకున్నారు. అలాగే అల్లాదుర్గంలో హనుమాన్ మందిరం వద్ద జయంతి వేడుకలను హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వీరహనుమాన్‌కు జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆలయంవద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు కె.నరేందర్, శివనారి, బత్తుల సురేష్, సంతోష్, సదానందం, నవనీత్, రమేష్, రాందాస్, వెంకటేశం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో...

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: హనుమాన్ జయంతీ వేడుకలను పురస్కరించుకోని గురువారం మల్లుపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో యువకులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే జంగరాయిలోని హనుమాన్ దేవాలయంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.ఖాజాపూర్‌లో హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.

మాసాయిపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

వెల్దుర్తి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: మాసాయిపేటలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ రోహిణిప్రియదర్శిని సందర్శించారు. మాసాయిపేటలో పోలీస్‌స్టేషన్ కోసం కేటాయించిన భవనాన్ని ఆమె పరిశీలించారు. శాంతి భద్రతల పరిరక్షణకు మాసాయిపేటలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సర్పంచి మధుసూదన్‌రెడ్డి ఎస్పీని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ తరపున వినతిపత్రం అందజేస్తే పరిశీలిస్తామని సమాధానమిచ్చారు. అనంతరం శ్రీసాయిబాబా మందిరంలో ఆమె పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, సీఐ శ్రీధర్, రామాయంపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితులను జాగృతం చేస్తా : బాబు

దళిత రత్న, యువ రత్న అవార్డును అందుకున్న బాబు

కొల్చారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: అవార్డు తీసుకోవడంతో బాధ్యత మరింత పెరిగిందని, దళితులకు జరుగుతున్న అన్యాయాలపై వారిని జాగృతం చేస్తానని అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు బాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో బాబు మీడియా సమావేశంలో మాట్లాడారు. బాబు జగ్వివన్‌రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఉత్సవాల కమిటీ చైర్మన్ పాపయ్య, జంగా శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో దళిత రత్న, యువ రత్న అవార్డు ప్రదానం చేసినట్లు బాబు తెలిపారు. ఈ సందర్భంగా మేడి పాపయ్య, జంగా శ్రీనివాస్‌లకు బాబు కృతజ్ఞతలు తెలిపారు.

చాకలిమెట్ల దేవస్థానంలో మాధవానంద సరస్వతి ప్రత్యేక పూజలు

శివ్వంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: చాకలిమెట్ల శ్రీసహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతిస్వామి పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా మాధవానంద సరస్వతి స్వామి అంజన్నకు ప్రత్యేక పూజలు, చందనోత్సవం, అభిషేకం నిర్వహించారు. మాధవానంద సరస్వతి స్వామికి ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు స్వాగతం పలికారు. అదేవిధంగా హనుమాన్ జయంతి సందర్భంగా ఈ దేవాలయాన్ని నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు సివిల్ జడ్జి అనిత సందర్శించి స్వామి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వాహణాధికారి సార శ్రీనివాస్, ప్రధాన అర్చకులు దేవదత్తుశర్మ, అర్చకులు శ్రీవత్సవశర్మ, దేవిశ్రీశర్మ, ప్రభురాజశర్మ, సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

11వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ నిరాహార దీక్షలు

రామాయంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలనే డిమాండ్‌తో అఖిలపక్షం నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రామాయంపేటకు విచ్చేసిన గౌరవ మంత్రి హరీష్‌రావు రామాయంపేటలో ఉన్న మేజర్ సమస్యల గురించి మాట్లాడకపోవడం గమనించదగ్గ విషయంఅన్నారు. ఇప్పటికైనా మంత్రి ప్రజల మధ్యనే రెవెన్యూ డివిజన్ గురించి స్పష్టమైన హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీ వద్ద ఏర్పాటు చేసిన వేదిక మీద స్థానిక నాయకులు రెవెన్యూ డివిజన్ గురించి చర్చించిన నాయకులకు దన్యవాదాలు తెలియజేశారు. నాయకులు చర్చించినప్పటికీ దానిపైన మంత్రి ఏమాత్రం స్పందించలేదన్నారు. రామాయంపేట కొంత కాలంగా అన్ని విధాలుగా వెనకంజ వేసిందని, తిరిగి మరల గత వైభవాన్ని చేరుకోవాలన్నా, అభివృద్ధి చెందాలన్నా రెవెన్యూ డివిజన్ ఏర్పడడమే ఏకైక మార్గమని అన్నారు. కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటుచేయాలని అన్నారు. ఒకవేళ రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయకపోతే రేపు జరుగబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులతో పాటు రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న మెదక్ ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి

మెదక్‌లో రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

అల్లాదుర్గంలో రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

బండి సంజయ్‌ను తక్షణమే విడుదల చేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

మెదక్ అర్బన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌పై ప్రశ్నాపత్రాల లీకేజీ అక్రమ కేసు పెట్టి ఏ1గా చేర్చడం దురదృష్టకరమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా గురువారం మెదక్‌లో గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీశ్రేణులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లీకేజీలు చేయించేది మీరైతే బండి సంజయ్‌ను అరెస్టు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ప్రశ్నాపత్రాల లీకేజీ చేస్తూ సొమ్ము చేసుకుని దేశంలో ఉన్న వివిధపార్టీలకు మద్దతు కూడకట్టుకోవడానికి ప్యాకేజీ ఇస్తున్నారని ఆరోపించారు. ప్రజలను, నిరుద్యోగులను, కార్మికులను, వ్యవసాయదారులతో పాటు అన్ని వర్గాలకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని లిక్కర్ రాష్ట్రంగా చేస్తూ దేశాన్ని లిక్కర్ దేశంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని, కల్వకుంట్ల కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవడంలేదని, కల్వకుంట్ల రాజ్యాంగం నడుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఈ సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మధు, నందారెడ్డి, తాళ్లపలన రాజేశేకర్ ఉన్నారు.

ధర్నా రాస్తారోకో...

అల్లాదుర్గం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో బీజేపీ జిల్లా నాయకులు కంచరి బ్రహ్మం ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎగుర వేసిన అనంతరం ఐబీ చౌరస్తా వద్ద అరెస్టు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పోలీసులు బండి సంజయ్ ఒక ఎంపి అనే గౌరవంలేకుండా ప్రవర్తించడం సరైంది కాదన్నారు. అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు, సంగయ్య, యాదగిరి, గోపాల్, పరశురాం, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

రామాయంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

రామాయంపేట పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని బీసీ కాలనీ అభయ ఆంజనేయస్వామి దేవాలయం, పాండురెడ్డి కట్ట హనుమాన్ దేవాలయంతోపాటు శ్రీ రాజరాజేశ్వర సీతారామాంజనేయ నవగ్రహ సంతోషిమాత దేవస్థానంలో జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వర సీతారామాంజనేయ నవగ్రహ సంతోషిమాత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆమె స్వయంగా తినుబండారాలను భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, సొసైటీ చైర్మన్ బాదె చంద్రం, కౌన్సిలర్లు సుందర్‌సింగ్, బొర్ర అనిల్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, నాయకులు చింతల యాదగిరి, మర్కు దత్తుసాగర్, యాద నాగరాజు, కాముని శంకరయ్య, కాముని శ్రీనివాస్ తదితరులు, పైడి కాశీనాథ్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చల్మెడ గ్రామంలోని శ్రీతిరుమల గాయత్రి మాత ఆలయంలో జరిగిన హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు

గాయత్రి మాత ఆలయంలో...

నిజాంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

మండలపరిధిలోని చల్మెడ గ్రామంలోని శ్రీ తిరుమల గాయత్రి మాత ఆలయంలో గురువారం 31 వ వార్షికోత్సవంలో భాగంగా మూడవరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఆలయంలో గాయత్రిమాత మాహాయజ్ఞం, పూర్ణ హుతి, పుష్పార్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాయత్రిమాత వార్షికోత్సవాలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గాయత్రిమాత మంత్రం పఠించినట్లైతే సర్వరోగాలు దూరం అవుతాయన్నారు. అనంతరం కల్వకుంట గ్రామానికి చెందిన ముత్యాలకు వికలాంగుల సంక్షేమ పథకంకింద రూ.50 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రపాల్, ఎంపిపి సిద్దరాములు, సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎంపిటిసి బాలిరెడ్డి, భాస్కర్ రావు, పల్లె జితేందర్‌గౌడ్, మల్లిఖార్జున్‌గౌడ్, బట్టి జగపతి, బాదె చంద్రం పాల్గొన్నారు.

బైనంపల్లి రోహిత్‌కు మద్దతుగా....

నేడు రామాయంపేట నుంచి బైక్ ర్యాలీ

రామాయంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మైనమైనంపల్లి రోహిత్ రోడ్‌షో కోసం శుక్రవారం రామాయంపేట నుండి పెద్దఎత్తున యువత బైక్‌ర్యాలీగా వెళ్ళనున్నట్లు దామరచెరువు సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావు తెలిపారు. గురువారం ఆయన బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు వగ్గు శ్రీకాంత్‌సాగర్‌తో కలిసి మాట్లాడారు. శుక్రవారం మెదక్‌లో మైనంపల్లి రోహిత్ రోడ్‌షో పెద్ద ఎత్తున్న జరగనుందని తెలిపారు. ఈరోడ్‌షోకి రామాయంపేట నుండి సుమారుగా 200లకు పైగా బైకుల ద్వారా యువతతో ర్యాలీగా వెళ్లనున్నామన్నారు. యువనాయకుడు, మెదక్ నియోజవర్గ ఆశాదీపం మైనంపల్లి రోహిత్‌కు మద్దతుగా యువత బైక్ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా గత వారం క్రితం రామాయంపేటనుండి మైనంపల్లి రోహిత్‌కు మద్దతుగా సుమారు 1000 మంది యువకులు రామాయంపేట నుండి తరలివెళ్లి మైనంపల్లి రోహిత్‌ను కలిసి ఆయనకు మద్దతు తెలుపనున్నట్లు చెప్పారు.

రామాయంపేటలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

రామాయంపేట మున్సిపాలిటీలో గురువారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మెదక్ చౌరస్తాలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్‌చారి బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతాపార్టీ అన్నారు. తెలంగాణలో కూడా వచ్చే ఎన్నికల్లో గెలిచి బిజెపి జెండా ఎగరవేస్తామన్నారు. అందుకు బిజెపి కార్యకర్తలంతా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కవిత, ఓబీసీ మోర్చా నాయకులు కార్తిక్, సీనియర్ నాయకులు బల్ల పెంటయ్య, వెల్ముల రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు సతీష్‌రావు, నాయకులు భరత్, ఎర్రం శ్రీనివాస్, రమేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

గజ్వేల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని బస్టాండ్ వద్ద సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి సత్యసాయి సేవా సమితి సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, డిపో మేనేజర్ సురేఖ, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, సిద్దిపేట జిల్లా ఐవిఎఫ్ యువజన అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, సత్యసాయి సేవా సమితి సభ్యులు వెంకటేష్, వెంకటనర్సింహ్మారెడ్డి, రాములు, శంకరయ్య, చంద్రారెడ్డి, రాజయ్య, శ్రీహరి, లింగం తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్

చిన్నకోడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామంలో సర్పంచ్ సింగిరెడ్డి విజయలక్ష్మీ వినయరెడ్డితో కలిసి రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని అయన ప్రారంభించి మాట్లాడారు. 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి అద్దాలు అవసరం ఉన్న వారికి వెంటనే ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొ ండం వనితరవీందర్‌రెడ్డి, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఎంపిఓ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజన్సు

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజన్సు సూచించారు. సిద్దిపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో గురువారం అమె కౌన్సిలర్ అడ్డగట్ట కావేరి రేణుక అంజి, కమిషనర్ సంపత్‌కుమార్‌తో కలిసి రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు రెండో విడత కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుంచి చక్కటి స్పందన లభిస్తుందన్నారు. కంటి వెలుగులో చికిత్సలు చేయించుకున్న అనంతరం కంటి అద్దాలు అవసరం ఉంటే వెంటనే కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజాఆరోగ్యానికి సర్కారు పెద్ద పీట వేస్తుందన్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరూ కంటి సమస్యలను దూరం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, బిఆర్ఎస్వి నాయకులు మహిపాల్‌గౌడ్, అడ్డగట్ట శేఖర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం

-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

వర్గల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):

కంటి వెలుగు కార్యక్రమాన్ని సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రతి ఒక్కరి కళ్ళలో వెలుగులు నింపారని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం మజీద్‌పల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ బబ్బూరి లత శివరాములుగౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూదరి యాదగిరిగౌడ్, నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గోమాతల వాహనాన్ని పట్టుకున్నారు.. వదిలేశారు

శివ్వంపేట, ఏప్రిల్6 ప్రభాతవార్త:

గోమాతలను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు గురువారం పట్టుకున్నారు. తూప్రాన్-నర్సాపూర్ ప్రధాన రహదారిపై పోలీసులు చేస్తున్న వాహనాల తనిఖీల్లో భాగంగా ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ వాహనంలో మొత్తం 9 గోమాతలను తరలిస్తుండగా అందులో 3 గోమాతలు చనిపోయి ఉన్నాయి. మిగిలిన 6 గోమాతల విషయాన్ని ఎస్ఐ రవికాంత్‌రావు ధృవీకరించారు. గంటన్నర వ్యవధిలోనే విషయం బయటకు తెలవడంతో అక్రమ వ్యాపారులు స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించారు. మీడియా ప్రతినిధులు ఈ ఘటనను చిత్రీకరించిన వెంటనే వాహనంతో పాటు గోమాతలను అక్కడి నుండి తరలించడం పట్ల అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై పోలీసుల వ్యవహారశైలిపై నప్రజలు దుమ్మెత్తిపోస్తూ

అక్రమంగా తరలిస్తున్న గోమాతల వాహనం ఇదే

ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విలువైన గోమాతల తరలింపుపై శివ్వంపేట పోలీసుల వ్యవహారం వెనుక అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాహన యజమానులను పోలీసులు ప్రశ్నించగానే కోరుట్ల నుండి సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు వారు పోలీసులకు సమాధానం ఇచ్చారు.

ఎస్ఐ రవికాంత్‌రావు ఏమంటున్నారంటే..

గోమాతల అక్రమ తరలింపు విషయంపై ప్రభాతవార్త ప్రశ్నించగా తరలించిన మాట వాస్తవమే అని, గోమాతలను కొనుగోలు చేసిన రశీదులు వ్యాపారులవద్ద ఉన్నాయని, ఈ విషయం దృష్టిలో ఉంచుకొని వదిలేసినట్లు ఎస్ఐ చెప్పారు. అక్రమంగా తరలిస్తున్న వాహనంపైనా ఫైన్ వేశామని చెబుతున్నారు. చనిపోయిన గోమాతలను ఎక్కడికి తరలించారన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ఎస్ఐ రవికాంత్ రావు దాటవేశారు. దీనిపై జిల్లా ఎస్పీ విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.

బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొల్చారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో గురువారం భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి సాంబ వెంకటేశం, బూత్ అధ్యక్షులు గిరి, పోచేందర్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం సుభిక్షం

చిన్నశంకరంపేటలో భాజాపా జెండాను ఎగువేస్తున్న పోగుల రాజు

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: ప్రధాని మోదీ సారధ్యంలో బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. గురువారం బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను పోగుల రాజు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహానీయుల త్యాగాలు, ఆశయాల స్ఫూర్తితో నడుస్తున్న పార్టీ బిజెపి అని అన్నారు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు, అన్ని రంగాలలో ప్రపంచ అగ్ర దేశాలతో సహ పోటి పడుతుందన్నారు. నిజమైన దేశభక్తి ఉన్న పార్టీ ఒక్క బిజెపి మాత్రమే అని, సామాన్య కార్యకర్త సైతం ప్రధాని పదవీ చేపట్టేందుకు తమ పార్టీలో అవకాశం ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికలలో అధికారంలోకి రానున్నది బిజెపి మాత్రమే అని అన్నారు. నియంత పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు జనగామ మల్లారెడ్డి, నాయకులు రాచర్ల అశోక్, వనం నర్సింలు, మేడి స్వామి, మంజుల, సయ్యద్, భూపాల్, బాబు,శ్రీనివాస్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ పాపంతోనే రైతు ఆత్మహత్యలు

-పిసిసి సభ్యులు మ్యాడం బాలకృష్ణ, సుప్రభాత్‌రావు

రైతు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాపన్నపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: వ్యవసాయ రంగంపై బిఆర్ఎస్ ప్రభుత్వానికి అవగాహనలేదని, ఫలితంగానే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పిసిసి సభ్యులు మ్యాడం బాలకృష్ణ, సుప్రభాతరావు ఆవేదన వ్యక్తంచేశారు. రైత

కనుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర

నంగునూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మండలపరిధిలోని పాలమాకుల గ్రామంలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని యువత హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్‌లపై తిరుగుతూ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఓజల్, వెల్పుల ఐలయ్య, చామంతుల కనకరాజు, రంగు అశోక్‌గౌడ్, రాజు, గాండ్ల సంతోష్, పర్శరాములు, భూపాల్, రాజయ్య, అంజనేయులు, అనిల్, సంతోష్‌కుమార్, సతీష్, పర్శరాములు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో...

వీర హనుమాన్ విజయ యాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర ఘనంగా నిర్వహించారు. రంగధాంపల్లి చౌరస్తా నుంచి ప్రారంభమైన వీర హనుమాన్ విజయ బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ రూరల్ పోలీసు స్టేషన్ వరకు సాగింది. బైక్ ర్యాలీలో జై శ్రీరామ్, శ్రీ హనుమాన్ నినాదాలు హోరెత్తించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చక్రధర్‌గౌడ్, విశ్వహింద్ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజ్ఞాపూర్‌లో...

ప్రజ్ఞాపూర్‌లో శోభయాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లోని రామాలయం నుండి జగదేవ్‌పూర్ చౌరస్తా వరకు అక్కడి నుండి ఇందిరాగాంధీ చౌరస్తా వరకు హనుమాన్ భక్తులు, హైందవ సోదరులు హనుమాన్ శోభ యాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున జై హనుమాన్ అంటూ యువకులు, హనుమాన్ భక్తులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య, పంబాల అర్చనశివకుమార్, నాచారం డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు, బిఆర్ఎస్ నాయకులు కొనమైన కన్నాయాదవ్, మన్నె వెంకటేశం,సాయిబాబా, టెంట్ నర్సింలు, 4వ వార్డు అధ్యక్షుడు ఎక్కలదేవ్ కనకయ్య, కదుల్ల ఎల్లేశం, రామ్, పూదరి స్వామి, సాయి మహేష్, కాటు కళ్యాణ్ పాల్గొన్నారు.

కుకునూరుపల్లిలో...

కొండపాక, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : కుకునూరుపల్లిలో గురువారం హనుమన్ జయంతిని పురస్కారించుకొని గ్రామంలోని ప్రధాన వీదుల గుండా శోభయాత్ర నిర్వహించారు, కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, జిల్లా అర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కాచం నవీన్, కుకునూరుపల్లి భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన శకటోత్సవం

ఆకర్షణగా నిలిచిన మేకపోతుల బండి

బెజ్జంకి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మండల కేంద్రంలో ప్రారంభమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన శకటోత్సవం గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది.మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి భక్తులు ఎడ్ల బండ్లను, ట్రాక్టర్లను అందగా ముస్తాబు చేసి గుట్ట చుట్టూ తిరుగుతూ లక్ష్మీ నరసింహ స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. శకటోత్సవంలో ప్రధాన ఆకర్షణగా మేక పోతుల బండి నిలిచింది.

రెడ్డి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేద్దాం

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

మిరుదొడ్డి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రెడ్ల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. రెడ్లకు న్యాయంగా దక్కవలసిన రిజర్వేషన్ల, రెడ్డి కార్పోరేషన్ సాధించుకోవడమే లక్ష్యమన్నారు. సిఎం కెసిఆర్ రెడ్డిలకు ఇచ్చిన హామీ మేరకు రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 8న సిద్దిపేటలో రెడ్డి ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి మిరుదొడ్డి మండలంలోని మిరుదొడ్డి, మోతే, భూంపల్లి, ఖాజీపూర్, వీరారెడ్డిపల్లి, అల్మాస్పూర్, జంగాపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 8న సిద్దిపేటలో నిర్వహించ తలపెట్టిన రెడ్డి ఆత్మీయ సమ్మేళానానికి రెడ్డిలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదంచేయాలన్నారు. కార్యక్రమంలో రెడ్డి జెఎసి నాయకులు భూపాల్‌రెడ్డి, సత్తు మహిపాల్‌రెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి,ఎ సదానందరెడ్డి, బాల్‌రెడ్డి, దుర్గారెడ్డి, భిక్షపతిరెడ్డి, పన్యాల వెంకటరెడ్డి, వివిధ గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ట్రాక్టర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

కొండపాక, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : దుద్దెడ ట్రాక్టర్స్, జెసిబి యూనియన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన అధ్యక్షుడుగా దోమల అయిలయ్య, ఉపాధ్యక్షుడుగా వేముల కనకయ్య, పుట్ట మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా పాషా, కోశాధికారిగా చిలుముల పర్షరాములును ఎన్నుకున్నారు, కార్యవర్గ సభ్యులుగా రాజేశ్వర్‌రావు, బాలయ్య, గుండెల్లి అంజనేయులు, యాదగిరి, దుస్స చంద్రం, బాల్‌నర్సు, తిరుపతి స్వామి, రమేష్, శివకుమార్, కర్ణాకర్‌లున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఇన్సూరెన్స్‌ను ప్రతి ఒక్కరికి వర్తించేల చూస్తామని తెలిపారు.

ట్రాక్టర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

సిద్ధిపేటనలో పార్టీ జెండాను అవిష్కరిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

మర్కుక్‌లో బిజెపి జెండా ఆవిష్కరిస్తున్న రమేష్

చిన్నకోడూరులో పార్టీ జెండాను అవిష్కరిస్తున్న దృశ్యం

కొమురవెల్లిలో పార్టీ జెండాను అవిష్కరిస్తున్న దృశ్యం

ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలోని పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణలో ఈసారి బిజెపి సర్కారు అనే వాల్ పెయింటింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రశ్నించే గొంతులను రాష్ట్ర ప్రభుత్వం నొక్కాలని చూస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికం అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్‌రావు, రోశయ్య, పురుమాండ్ల నర్సింహ్మారెడ్డి, యాదవ్‌రావు, బోగి శ్రీనివాస్, కిషోర పాల్గొన్నారు.

మర్కుక్‌లో...

మర్కుక్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):

బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మర్కుక్‌లో ఆపార్టీ మండల అధ్యక్షుడు తడుపునూరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేందర్‌సింగ్, ఎస్సీ మోర్చా అధ్యక్షురాలు ముక్కిడి శాంతమ్మ, బిసి మోర్చా అధ్యక్షుడు పత్తి మహేష్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అత్తూరు సుమబోనాబాయ్,నాయకులు షామిల్, మొర్సు శ్రీకాంత్‌రెడ్డి, ఎండి.ఖాదర్, కరుణాకర్, పూస వంశీ, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్గల్‌లో...

వర్గల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):

బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వర్గల్‌లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరామ్‌శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం మహిపాల్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు జాలిగామ శంకర్‌గౌడ్, బిజెపైఎం మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు బెల్దె శ్రీనివాస్‌గుప్త, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దిండి నాగరాజుగౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రవల్లి మధుగౌడ్, బూత్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పంజాల కృష్ణగౌడ్, సాయియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరులో...

చిన్నకోడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

బిజెపి అవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి జెండాను పార్టీ మండల అధ్యక్షుడు పిట్ల పర్శరాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో రాష్ట్రంలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. బండి సంజయ్‌ని అరెస్టు చేయడం సరికాదన్నారు. అలాగే మండల పరిధిలోని మైలారంలో అవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను అవిష్కరించారు.

కొండపాకలో బిజెపి జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

వర్గల్‌లో బిజెపి జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు అక్కిన సంతోష్‌కుమార్, ఎర్రవెల్లి రాజి రెడ్డి, మహేందర్‌రెడ్డి, శివరాంగౌడ్, రవీందర్, రామ చంద్రారెడ్డి, చింతల చంద్రం, ఎనుగుల సాయికిరణ్, వడ్లూరి కనకయ్య, బోయిని రాకేష్, అన్నాడి రాజిరెడ్డి, అనిల్, ప్రవీణ్, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో...

మండల కేంద్రంలోని మిరుదొడ్డిలో బిజెపి రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేశం, శ్రీనివాస్, స్వామి, భూపాల్, సదానందం, కుమార్, సంజీవ్, రాజు, కర్ణకార్, రాములు, రమేష్, లింగం, గోపి, ఎల్లయ్య, మహేష్, బాలకిషన్, స్వామి, యాదగిరి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

కొమురవెల్లిలో బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండల పార్టీ అధ్యక్షులు దండ్యాల వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో పార్టీ జెండాను అవిష్కరించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, మల్లేశం, కృష్ణరెడ్డి, రాజుచారి, భిక్షపతి, శ్రీనివాస్, కరుణాకర్, బాపిరెడ్డి, రమేష్, మహేష్, రాజు, కరుణకర్, నరేష్, చిట్టిబాబు పాల్గొన్నారు.

కొండపాకలో...

కొండపాక, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

కుకునూరుపల్లి మండల కేంద్రంలో బిజెపి అవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జి గౌరారం కృష్ణ జెండాను అవిష్కరించారు.అనంతరం ఉమ్మడి మండలాల ఇంచార్జి రాములు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న జనసంఘ్ నుండి బిజెపి అవిర్భావించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు స్వామి, యాదగిరి, ంగయ్య, కర్ణాకర్, శేఖర్, రాజు, కిషన్, మల్లేశం సంతోష్, కనకరాజు, లింగం, కుమారస్వామి, గంగయ్య పాల్గొన్నారు.

షెడ్యూల్డ్‌కులాల విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం

షెడ్యూల్‌క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు మహంకాళి

సిద్ధిపేట రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : షెడ్యూల్డ్ కులాలలోని విద్యార్థులను ఉన్నత చదువులు చదివేల ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషన్‌ల్ సొసైటీ పని చేస్తుందని సొసైటీ అధ్యక్షులు మహంకాళి అన్నారు. జిల్లా కంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు పదో తరగతి ఇంటర్, డిగ్రీ, పీజీ అపై తరగతులు చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ అధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి రోజున ఈ పురస్కారాలు అందిస్తామన్నారు. ప్రతి విద్యార్థికి నగదు, ప్రశంసా పత్రంతో పాటు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం బుక్కును విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు ఈనెల 11లోపు సొసైటీ సభ్యులను సంప్రదించాలన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో సొసైటీ సభ్యులు కౌన్సిలర్ గ్యాదరి రవీందర్, నారాయణ, రామస్వామి, రాములు, సాకి అనంద్, వెంకన్న పాల్గొన్నారు.

చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విరాళం

గజ్వేల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త): చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం గజ్వేల్ పట్టణంలో హనుమాన్ జయంతోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు నాయిని సందీప్, కాశమైన సందీప్, మంతూరి నాగరాజు, ఎర్రవాడ అరవింద్, దేవసాని హనుమాన్‌దాస్‌లకు రూ.10వేల విరాళాన్ని అందజేశారు. అలాగే చెలిమి ఫౌండేషన్ సభ్యులు గుర్రం శ్రీకాంత్ రూ.5వేలు, పిట్ల ఆంజనేయులు రూ.3వేలు, చాడ విష్ణువర్ధన్‌రెడ్డి రూ.3వేలు, మహేందర్‌రెడ్డి రూ.1116 అదనంగా అందజేశారు. మొత్తం 22,116 రూపాయల విరాళాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రం తులసిదాస్, ఉపాధ్యక్షుడు కొండాపురం యాదగిరి, ప్రధాన కార్యదర్శి మంగలిపల్లి కిరణ్‌కుమార్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, టెంట్ నర్సింలు, నాగపురి రమేష్, శ్రీనివాస్, యాట ఆంజనేయులు, గంగిశెట్టి ప్రవీణ్, ఎర్రం రాజు, నందాల కృష్ణ, ఎక్కలదేవి కనకరాజు, ఆంజనేయులు, తూం దేవేందర్ పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

తార్నాక, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ ఒ.యూలో ఎస్‌జేఏసీ,ఒ.యూ జేఏసీ నాయకులు, బీజేపీ సీనియర్ నాయకులు దరువు ఎల్లన్న ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దరువు ఎల్లన్న మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన పోరాడుతున్న బండి సంజయ్‌ను కక్షపూరితంగా అరెస్టు చేశారని ఆరోపించారు. ఎంపీ అని కూడా చూడకుండా అర్ధరాత్రి సంజయ్‌ను అరెస్టు చేయడమేమిటని ప్రశ్నించారు. బేషరతుగా ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లారావు, రాస వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయంలో పూజలు చేసిన మంత్రి తలసాని

కంటోన్మెంట్,ఏ ప్రిల్ 6 ప్రభాతవార్త: హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం 6వ వార్డులోని తాడ్‌బండ్ దేవాలయంలో నిర్వహించిన పూజా కార్య క్రమాలకు రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పాండు యాదవ్ ఆధ్వర్యంలో 300 బైక్‌లతో 6వ వార్డు సీతారామ్‌పూర్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది: శ్రీగణేష్

కంటోన్మెంట్, ఏ ప్రిల్ 6 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని ఎస్.జి.ఎఫ్.పొండర్, బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం కంటోన్మెంట్‌లోని రెజిమెంటల్ బజార్, తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయం, కాకగూడ, బొల్లారం పరిసర ప్రాంతాల్లోని హన్‌మాన్ దేవాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోండా డివిజన్‌లోని సెకండ్ బజార్‌లో సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు గౌతమ్, శరత్, మల్లేశ్, భాస్కర్ గౌడ్, భిక్షపతి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి

కంటోన్మెంట్,ఏ ప్రిల్ 6 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని, భగవంతున్ని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ తెలిపారు. హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని కంటోన్మెంట్ 6వ వార్డులోని హన్‌మాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులందరికి క్రిషాంక్ చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మోని, రఘు, సాయి, సాగర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయంలో హన్‌మాన్ జయంతి

కంటోన్మెంట్, ఏ ప్రిల్ 6 ప్రభాతవార్త: హన్‌మాన్ జయంతిని పురస్కరించు కొని గురువారం కంటోన్మెంట్ 6వ వార్డు తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయం లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో పూజలు చేసిన లాస్య నందిత

కంటోన్మెంట్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: హన్‌మాన్ జయంతిని పురస్కరించు కొని గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో నిర్వహించిన హన్‌మాన్ జయంతి వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు లాస్య నందిత, నివేదితలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హనుమంతుడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చిక్కడపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని ఈశ్వర్‌లక్ష్మీ హాస్పిటల్ పక్క చంద్రశేఖర్ యాదవ్ సొంత ఖర్చుతో హనుమాన్ దేవాలయం ఆవరణలో తయారు చేయించిన హనుమంతుడి విగ్రహాన్ని గురువారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్ఎస్ నేత ముఠాజైసింహాతో కలిసి లాంఛనంగా ఆవిష్కరించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన ఈ విగ్రహానికి వేదపండితులు శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు, ఇతర సంప్రోక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న అనంతరం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్ పాల్గొన్నారు.

సంజయ్‌పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై అక్రమ కేసులు బనాయించి జైలులో పెట్టడం అప్రజాస్వామికమని బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్, బిజెపైఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్ అన్నారు. గురువారం హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికల వద్ద హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శోభయాత్రలో పాల్గొంటున్న వారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బిజెపి నేతలు కిరణ్, గోపి, సోమ సతీష్ తదితరులు పాల్గొన్నారు. బేషరతుగా వెంటనే బండి సంజయ్‌ని విడుదల చేయాలని, అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఆత్మీయ సమ్మేళన వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం నేతలు

రెడ్డి ఆత్మీయ సమ్మేళన సభ

మర్కుక్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త): ఈనెల 8న సిద్దిపేటలో నిర్వహించే రెడ్డి ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని మర్కుక్ మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మర్కుక్‌లో గురువారం రెడ్డి ఆత్మీయ సమ్మేళన సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెడ్డి ఆత్మీయ సమ్మేళన సభకు మండలం నుండి రెడ్డి కులస్తులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

-పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్

ములుగు, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త): బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ, తాము ఎప్పుడూ అండగా ఉంటామని పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్ పేర్కొన్నారు. ములుగు మండల పరిధిలోని లక్ష్మక్కపల్లిలో జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కొక్కొండ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఆశెల్లి శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాంపూర్‌కు చెందిన నాయకుడు మల్లేష్‌లు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తామని సమావేశంలో ప్రకటించారు. పార్టీ కోసం శ్రమించిన వారికి పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ధీమా ఇచ్చారు.

బిందు సేద్యంతో రైతులకు అధిక లాభాలు:ఎమ్మెల్యే

రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

బెజ్జంకి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : బిందు సేద్యం ద్వారా రైతులకు అధిక లాభాలు అశించవచ్చునని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో 22 మందికి సబ్సీడీ ద్వారా పలువురు రైతులకు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధ

ఈ నెల 11న జడ్పీ సమావేశం

సంగారెడ్డి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈనెల 11న నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సిహెచ్.ఎల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 11న ఉదయం 11 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి అధ్యక్షతన జడ్పీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. గౌరవ సభ్యులందరూ నిర్దేశిత సమయంలోపు సమావేశానికి హాజరుకావాలని జడ్పీ సీఈఓ కోరారు.

వైభవంగా హనుమాన్ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కౌడిపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

పాంపల్లిలో గురువారం శ్రీ శివపంచాయతన ఆభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జ్యోతి ర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేష్‌శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టు రాములు శర్మ వేదమంత్రాల నడుమ ఆలయంలో గల శివ పంచాయతన ఆంజేయస్వామికి పంచామృత అభిశేషేకం చందన ఆలంకరణ గణపతిపూజ నవగ్రహ పూజ, గణపతి హోమం, వాస్తుపూజ, రుద్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భారీగా భక్తులు తరలివచ్చి ఆంజేయ స్వామిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. పురోహితులు దేశాయిపేట హరీష్‌శర్మ.రోహిత్‌శర్మ నితిన్‌శర్మ, లక్ష్మీకాంతం, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు పాంపల్లి గ్రామ ప్రజలు భారీగా భక్తులు తరలించ్చారు.

బొల్లారంలో బీజేపీ జెండా ఆవిష్కరణ

బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు. ఏప్రిల్6 ప్రభాతవార్త:

బొల్లారం మున్సిపల్ పరిధిలోని కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి నాయకత్వంలో 10వ వార్డులో 43వ బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టి. సాయి కిరణ్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, బీజేపీ మహిళా అధ్యక్షురాలు డి. ప్రవంతిరెడ్డి, సీనియర్ నాయకులు టి. రవీందర్‌రెడ్డి, కె. లక్ష్మణ్ స్వామి, రాజారాం, రవీందర్‌రెడ్డి, రోహిత్‌సింగ్, శారదల ఆధ్వర్యంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరెడ్డి, ఎ. సరస్వతి, రాజ్‌కుమార్, రవి కుమార్, నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, ఏప్రిల్6 ప్రభాతవార్త:

జిన్నారం మండల పరిధిలోని సోలాక్‌పల్లి గ్రామంలో అనంత పద్మనాభ స్వామి సర్వే నెంబర్ 774 భూమిలో అక్రమంగా ఈద్గా నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారని, దేవాలయానికి సంబంధించిన భూముల్లో ఈద్గా నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని ఆ గ్రామ వార్డు సభ్యులు జగన్‌రెడ్డి జిల్లా మాజీ బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డితో కలిసి తహశీల్దార్ దశరథ్‌కు వినతిపత్రం అందజేశారు. దేవాలయానికి సంబంధించిన భూమి సుమారు రెండు కోట్ల విలువ అని, గతంలో ముస్లింలకు కేటాయించిన పీర్ల గుట్ల వద్ద ఈద్గా నిర్మించకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని జగన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమడుగు రమేష్, పుడూర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో ఘనంగా హనుమాన్ శోభయాత్ర

హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు

నర్సాపూర్, ఏప్రిల్ 6.ప్రభాతవార్త హనుమాన్ విజయోత్సవం పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి పార్టీ ఆర్ఎస్ఎస్ అధ్వర్యంలో నర్సాపూర్‌లో హనుమాన్ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ శోభయాత్రలో హిందు కార్యకర్తలు, బిజెపి నాయకులు జై హనుమాన్, జైజై హనుమాన్ అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు ర్యాలీ లో పాల్గొన్నారు. ఈర్యాలీ నర్సాపూర్ రాయరావు చెరువు వద్ద గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుండి ప్రారంభమై బస్టాండ్ రోడ్డు మీదుగా పెద్ద చింతకుంట శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయం వరకు సాగింది. ఈ ఆలయంలో శ్రీ జలంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానంలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ వనముల ఓంకార్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్,సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి, ఓబీసి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేశ్ గౌడ్, కౌన్సిలర్లు బుచ్చెష్‌యాదవ్, రాజెందర్, ఎరుకలి యాదగిరి, నాయకులు బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, పట్టణ ప్రదాన కార్యదర్శి బాల్‌రాజు,మాజీ సర్పంచ్ వెంకటరమణారావు, పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో నిరసన

తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ను అక్రమంగా అరెస్ట్ చేయించిన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగానర్సాపూర్‌లో అంబెడ్కర్ చౌరస్తాలో బిజెపి అధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి, ఓబీసి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు బుచ్చెష్‌యాదవ్, రాజెందర్, ఎరుకలి యాదగిరి, నాయకులు బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, పట్టణ ప్రదాన కార్యదర్శి బాల్‌రాజు, బిజెపివైఎం నాయకులు పాల్గొన్నారు.

విలేఖరులతో మాట్లాడుతున్న తెలంగాణ మంజీర రైతు సమాఖ్య బాధ్యులు

పంట రుణ మాఫీ చేసి రైతులకు ఆదుకోవాలి

తెలంగాణ మంజీర రైతు సమాఖ్య బాధ్యులు

సదాశివపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం రెండవ మారు ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడియవస్తున్నా రైతులకు పంట రుణాల మాఫీ నేటికి పూర్తి చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సమాఖ్య బాధ్యులతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ త్వరలోనే శాసన సభ ఎన్నికలు రానున్నాయన్న విషయాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గుర్తించుకుని త్వరలోనే పంట రునాలను మాఫీ చేయాలని సూచించారు. రైతుల రుణాలను పూర్తి స్థాయిలో (1 లక్ష వరకు) మాఫీ కాకుంటే ప్రభుత్వం రైతుల నుంచి ఇబ్బందులను ఎదుర్కొనక తప్పని స్థితి నెలకొంటుందని సూచించారు. ఇంత వరకు ఉన్న రుణాలను మాపీ అయితే కాని బ్యాంకులు రైతులకు రుణాలు ఇచ్చే పరిస్థితిలో లేరని, రైతులు తమ రుణాలను చెల్లించుకోలేని స్థితిలో ఉన్నారని, అందుకు ప్రభుత్వం వెంటనే తాము చేసిన హామిని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సమావేశంలో సమాఖ్య బాధ్యులు, రైతులు శ్రీశైలం, రాజు, శేఖర్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపియంకు ఐకెపి విఓఏల సమ్మె నోటీసు



ఐకెపి ఏపియంకు సమ్మె నోటీసు ఇస్తున్న విఓఏలు

కంగ్టి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఏకేసి విఓఏల సమ్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 16వ తారీఖు వరకుఆన్‌లైన్ పనులను బంద్ చేస్తున్నట్లు ఐకెపి ఏపియంకు గురువారం ఐకెపి విఏఓలు సమ్మె నోటీసు అందచేశారు. ఏకెపి విఏఓలు అజీజ్, శ్రీపతి,రాములు, ఎల్లయ్య, దత్తురెడ్డి, సవిత, మొగులయ్యలు మాట్లాడుతూ ఏప్రిల్ 16 వరకు తమ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఏప్రిల్ 17న రాష్ట్ర వ్యాప్తంగా నిరవధికసమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు. విఏఓలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం 26వేలు చెల్లించాలన్నారు. 10లక్షల రూపాయల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. తమ సంఘం డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

ఘనంగా హనుమాన్ జయంతి.. అన్నదానం

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మనూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతిని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో కొలువున్న ఆంజనేయస్వామి వారి ఆలయాల్లో ఉదయం ఆయా గ్రామాల భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన మనూర్‌లోని హనుమంతుడి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదం (అన్నదానం) ఏర్పాటు చేశారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: సంగారెడ్డిలోని సెయింట్ అంథోని పాఠశాలలో గురువారం ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ కరుణకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనదైన ప్రతిభను కలిగి ఉండి మంచి విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు. మెరుగైన ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అరుణరెడ్డి, ఏఓ జయబాలరెడ్డి, డైరెక్టర్ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులుగా బబ్బూరి కృష్ణ

నర్సాపూర్, ఏప్రిల్ 6.ప్రభాతవార్త: బిజెపి అనుభంద సంఘం ఎస్సీ మోర్చా నర్సాపూర్ పట్టణ అధ్యక్షులుగా బబ్బూరి కృష్ణ ను నియమిస్తు గురువారం బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ నియామకపు పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులుగా నియామకమైన కృష్ణ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో బిజెపి పార్టీని భలోపేతం చేయడం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

నేటి నుంచి బేతాళ స్వామి జాతర ఉత్సవాలు

అల్లాదుర్గం, ఏప్రిల్6 ప్రభాతవార్త:

భూత ప్రేత పిచాశాలకు అధిపతి అయిన బేతాళుడికి ఉత్సవాలు నిర్వహించడం ఏమిటా అని తెలియని వారికి ఆశ్చర్యం కలిగినా ఇది వాస్తవం. కర్ణాకట, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న ఏకైక బేతాళుడి ఆలయం మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఉంది. ప్రతి ఏటా ఈ బేతాళ స్వామి ఉత్సవాలు జరపడం ఇక్కడ 400 సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తుంది. భూత ప్రేత పిశాచాలకు అధిపతి అయినప్పటికీ స్వామిని దర్శించుకుంటే కరువు కాట కాలు, వ్యాధులు, సమస్యలు లేకుండా చూస్తాడని ప్రజల నమ్మకం. ప్రతి ఏటా ఇక్కడికి లక్షలాది మంది భక్త జనం వచ్చి బేతాళ స్వామిని దర్శించుకుకొని కోరిన కోరికలు తీర్చాలని కోరుకుంటారు. జిల్లాలోనే ఏడుపాయ వనదుర్గా భవాని జాతర తరువాత రెండవ పెద్ద జాతరగా బేతాళ స్వామి జాతర ఉత్సవాలు జరుగుతాయి. మండల కేంద్రమైన అల్లాదుర్గం శివారులోని పచ్చని వేప చెట్లు, మర్రి, రాగి పెద్దపెద్ద చెట్ల మధ్య న వెలిసిన బేతాళ స్వామి ఆలయం ప్రశాంత వాతావరణంలో ఉంది, ఈ జాతర ఉత్సవాలు ఈ నెల 7 నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. భూత ప్రేత పిచాశాలకు అధిపతి అయిన బేతాళుడి పేరిట వారం రోజుల పాటు నిర్వహించే ఈ జాతర ఉత్సవాలకు అల్లాదుర్గం సంస్థానాధీశులు ఇ. అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. పేరు ప్రఖ్యాతలు కలిగిన ఈ బేతాళుడి జాతర ఉత్సవాలకు రాష్ట్రం నలమూలల నుండే కాకుండా కర్ణాకట, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు హాజరవుతుంటారు. ఈ జాతరకు సుమా రు 400 సంవత్సరాల చరిత్ర ఉందని పూర్వీకులు కథలు కథలుగా చెబు తుంటారు. ఈ జాతర ప్రతి ఏటా బోనాలతో ప్రారంభమై, బండ్లు ప్రదిక్షిణలు చేయిస్తారు. ఏ ఇంట చూసిన ఈ జాతరకు బంధు మిత్రుల ఇండ్లు కిటకిటలా డుతాయి.

వారం రోజుల పాటు జాతర ఉత్సవాలు

అల్లాదుర్గంలో బేతాళ స్వామి ఆలయం

వెలసిన బేతాళ స్వామి

ఈ నెల 7వ తేదీన పోలేరమ్మ దేవతకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. 8న పోచమ్మకు బోనాలు, 9న దుర్గమ్మకు బోనాలు, 10వ తేదీన బేతాళ స్వామిని పెద్దఎత్తున బోనాల ఊరేగింపు నిర్వహిస్తారు. 11న సాయంత్రం బేతాళ స్వామికి బండ్ల ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ బండ్ల ఊరేగింపులో అల్లాదుర్గంతో పాటు చుట్టు ప్రక్కల మండలాల ప్రజల కూడా రంగు రంగులతో బండ్లను అలంకరించి ఒకరితో ఒకరు పోటాపోటీగా బేతాళ స్వామి ఆలయం చుట్టూరా ప్రదిక్షణలు చేయి స్తారు. 12న భజనలు, 13న భాగవతాలు, 14న వినోద కార్యక్రమాలు, రాత్రి లం కా దహణం, 15వ తేదీన బేతాళ స్వామి పాశి బండ్ల ప్రదిక్షణలు నిర్వహించి జాతరకు ముగింపు పలుకుతారని ఆలయ కమిటీ చైర్మన్ అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు. పెద్దఎత్తున జరిగే ఈ జాతరకు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు హాజరవుతున్నా ఆర్టీసీ బస్సుల సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ప్రతి ఏటా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సారైనా నారాయణఖేడ్, సంగారెడ్డి, మెదక్, జహీరాబాద్ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడిపి భక్తులకు సౌకర్యం కల్పించాలని ఈ ప్రాంత వాసులు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు పూజాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

అన్ని మతాల సారాంశం ఒక్కటే : ఎమ్మెల్యే

రామచంద్రాపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: అన్ని మతాల సారాంశం ఒక్కటే అని, కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి ఉంటేనే సమాజం ప్రశాంతంగా ఉంటూ అభివృద్ధి బాటలో పరుగులు పెట్టే అవకాశం ఉంటుందని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని సిందు గూడెం తండాలో ఎమ్మెల్యే తన స్వంత నిధులతో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం, ఈద్గా నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనలు చేపడుతున్నామన్నారు. తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దేవేందర్ యాదవ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

బిహెచ్ఈఎల్ నుంచి ఏసీ స్లీపర్ బస్సులు

ఏసీ స్లీపర్ బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: బీహెచ్ఈఎల్ ఆర్టీసి డిపో నుంచి ఏసీ స్లీపర్ బస్సుల్లో ప్రయాణీకులు ఇక నుంచి ప్రయాణం చేయవచ్చు. గురువారం డిపో నుంచి తిరిఉపతికి, చెన్నైకి ప్రయాణించేందుకు పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి లహరి ఏసీ స్లీపర్ బస్సులను జండా ఊరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో పల్లె నుంచి పట్నం వరకు టిఎస్ ఆర్టీసి అనేక సేవలను అందిస్తోందన్నారు. లాభాపేక్ష లేకుండా ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందిస్తున్న టిఎస్ ఆర్టీసిలోనే ప్రయాణీకులు ప్రయాణించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్గ సేవలతో ప్రజలు మంచి ఫలితాలను అందుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. 116 రూపాయలు చెల్లించిన భక్తులకు శ్రీరాములోరి కల్యాణ తలంబ్రాలు ఇంటి వద్దకు చేర్చిన ఘనత టిఎస్ ఆర్టీసికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ కౌన్సిలర్ తొంట అంజయ్య, డిపో మేనేజర్ సుధాకర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ మందిర నిర్మాణానికి విరాళం

సంగ్రామ్ మహరాజ్‌కు విరాణాన్ని అందజేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: కొండా పూర్ రామ మందిరంలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా ఆలయంలో కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టరు పెద్దశంకరంపేట మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ ఆంజనేయ స్వామిని దర్శించుకుని గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాజీ ఎంపీపీ మాట్లాడుతూ కొండాపూర్‌లో నిర్మిస్తున్న రామ మందిర నిర్మాణానికి తనవంతుగా సహాయంగా రూ. 1లక్ష 25 వేల విరాళాన్ని సంగ్రామ్ మహారాజ్ చేతుల మీదుగా విగ్రామ్ రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు తరపున అందజేశారు. కృష్ణమూర్తి, వెంకాగౌడ్, అంజాగౌడ్, కూర్ణం ప్రశాంత్, విఠల్‌గోండ, పొట్టి ప్రవీన్‌కుమార్, ర్యాకల్ అంజన్న,నరేష్‌గౌడ్, చింటు,ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ విజయోత్సవ పర్వదినోత్సవం

నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో గురువారం శ్రీహనుమాన్ విజయోత్సవపర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ నుండి హనుమాన్ విజయోత్సవ ర్యాలీ రావడంతో ఈ ఆలయంలో బిజెపి నాయకులతో నిండిపోయింది.ఈ మేరకు కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్‌లు బిజెపి నాయకులు కలిసి శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు వారు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో శ్రీ జలాంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృతాభిషేకం, చందన లేపనం పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి నరసింహులు

కంటి వెలుగును ప్రారంభించిన ఎంపిపి

హత్నూర, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: హత్నూర మండల పరిధిలోని పన్యాల గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ఎంపిపి నరసింహులు, గ్రామ సర్పంచ్ శ్వేతా బుచ్చిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి నరసింహులు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పరీక్షలు చేయించుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగును విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బుచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ యాదగిరి, బీఆర్ఎస్ యువత మండల అధ్యక్షులు తుమ్మలపల్లి కిశోర్, డాక్టర్ రాజేశ్వరి, పంచాయతీ సెక్రెటరీ శ్వేత, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వార్డు మెంబర్ వీరేశం, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ, రామాగౌడ్, నారాయణరెడ్డి, సంగమేశ్, రాజు, రాజిరెడ్డి, రామస్వామి, బ్రహ్మి, ఆంజనేయులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

మృతురాలి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుమ్మడిదల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: గుమ్మడిదల మండల పరిధిలోని నల్లపల్లి గ్రామంలో అనారోగ్యంతో చాకలి దాకమ్మ మృతి చెందడంతో నల్లపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి తెలుపగా మృతురాలి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ వెంటనే స్పందించి తన సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోమడుగు శంకర్, విలేజ్ ప్రెసిడెంట్ దానోల్ల మహేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షులు ఫాయాజ్ షరీఫ్, అశోక్‌గౌడ్, వార్డు సభ్యులు రామగౌడ్, బాలయ్య, చంద్రయ్య, ఆశయ్య, యాదయ్య, నరేష్, రాగుల తేజ, శివ పాల్గొన్నారు.

ఘనంగా పిఎం కుమార్తె జన్మదిన వేడుకలు

గుమ్మడిదల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: మండల కేంద్రమైన గుమ్మడిదల మాజీ ఉపసర్పంచ్, సంగారెడ్డి జిల్లా యువనేత మూడు చింతల నరేందర్‌రెడ్డి తన చిన్న కుమార్తె ప్రతికశ్రీ జన్మదిన వేడుకలు ఘనంగా జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతారెడ్డి హాజరై చిన్నారి ప్రతికశ్రీను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేయించి శుభ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, సరెడ్డిగారి జైపాల్‌రెడ్డి, ఎండి.గౌస్, కవ్వం రవీందర్‌రెడ్డి, కాలకంటి రాజిరెడ్డి, నిమ్మ సంతోష్‌రెడ్డి, చిమ్ముల శ్రీనివాస్‌రెడ్డి, కొత్త కృష్ణ, శ్రీకాంత్‌చారి, మల్లేష్, కిరణ్‌రెడ్డి, ముత్యంరెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: యువతనే గుమ్మడిదల మాజీ ఉపసర్పంచ్ మూడు చింతల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతారెడ్డి జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ దయానంద్, గుమ్మడిదల వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, అతినారం రాము, నాయకులు దాసరి ఆంజనేయులు యాదవ్, సంద్యాల రవికాంత్‌రెడ్డి, ఎం.డి.గౌస్, కవ్వం రవీందర్‌రెడ్డి, కాలకంటి రాజిరెడ్డి, నిమ్మ సంతోష్‌రెడ్డి, చిమ్ముల శ్రీనివాస్‌రెడ్డి, సప్పటి భాస్కర్, ఎండి సాదిక్, కొత్త కృష్ణ, శ్రీకాంత్‌చారి, భాస్కర్, సత్తార్, ముత్యంరెడ్డి, ఫజల్, అమీర్, ఫైజల్, మజర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో